ఎడిటర్ :
మంచె శరత్ చంద్ర
సంపుటి : 14
సంచిక : 09
పేజీలు : 5 వెల రూ. 2/-
శనివారం
06 జూన్ 2026
PUBLISHED FROM :
HYDERABAD

AM న్యూస్
ప్రతిదినం ప్రత్యేకం
www.amnews7.com

## అసమ్మతికి కళ్లెం వేసే యత్నం

- లోక్‌సభకు పోటీ చేసే యోచనలో మమత



2 లో

నీటి ప్రాజెక్టుల పేరుతో

## బిఆర్ఎస్ కోట్ల దోపిడీ

- కమీషన్లు దండుకుని ఒక్క ఎకరాకు నీరు అందించలే
- కెసిఆర్ హయాంలో ఒక్క ప్రాజెక్ట్ చేపట్టలేదు
- కమీషన్ల కోసం కాళేశ్వరం చేపట్టినా..కూలింది
- ఉమ్మడి జిల్లాలో జూరాల మినహా అన్ని ప్రాజెక్టుల్లో పెండింగే
- పాలమూరు ఎంపిగా ఉన్నా జిల్లాకు కెసిఆర్ చేసింది శూన్యం
- గతంలో ఇబ్బడిముబ్బడి అప్పులతో మళ్లీ అప్పు పుట్టకుండా చేశారు
- జిల్లా ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం
- రెండోరోజు జిల్లాలో పర్యటించిన సిఎం రేవంత్ రెడ్డి

2 లో



మీ పదేళ్ల పాలన..

## నా రెండున్నరేళ్ల పాలనపై చర్చిద్దామా

- డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టిన చోట మీరు ఓట్లు అడగండి
- ఇందిరమ్మ ఇళ్లు కట్టిన దగ్గర మేం ఓట్లు అడుగుతాం
- ఎంపిగా గెలిపిస్తే పాలమూరు ఒరగబెట్టిందేమీ లేదు
- మీకు డిపాజిట్లు వస్తే.. నా పేరు మార్చుకుంటా
- నిలిచిపోయిన ప్రాజెక్టుల పునరుద్ధరణె మా లక్ష్యం
- జడ్చర్ల సభలో కెసిఆర్‌కు సిఎం రేవంత్ సవాల్

2 లో



## సంస్కృతి సాంప్రదాయాలను విశ్వవ్యాప్తం చేసిన చేనేత

- గ్రేడ్ పోచంపల్లి చేనేత ఎగ్జిబిషన్ ప్రారంభం..
- 7వ తేదీ వరకు కొనసాగనున్న చేనేత ప్రదర్శన..
- పోచంపల్లి చేనేత కళకు అంతర్జాతీయ గుర్తింపు..



2 లో

## పాలన చేతగాక పోతే రాజీనామా చేయండి

- ధాన్యం కొనుగోళ్లకు ప్రణాళిక లేకుంటే ఎలా
- కేంద్రాన్ని తిడుతూ సమస్యలను దాటవేస్తారా
- సిఎం రేవంత్‌పై మండిపడ్డ ఎంపి అర్వింద్

2 లో



## ఆసక్తికరంగా తమిళనాడు రాజకీయాలు

- కొత్త పార్టీ పెట్టబోతున్న అన్నామలై
- ప్రజలు లక్ష్యంగా రాజకీయ పార్టీని నడిపిస్తా
- బిజెపికి భారం కాకూడదనే బయటకు వచ్చా
- ఒంటరిగా పోటీచేయాలన్న తనవాదనను పట్టించుకోని బిజెపి
- గతంలో రజనీకాంత్ సార్ తనతో కలవమని కోరారు
- మీడియా సమావేశంలో మాజీ బిజెపి నేత అన్నామలై

2 లో



## దేశంలో కొందరు నిరాశావాదులు ఉన్నారు

- ఆత్మనిర్భర్ భారత్ దేశ దృఢ సంకల్పాన్ని విమర్శిస్తుంటారు
- సూరత్ సభలో రాహుల్‌పై ప్రధాని మోడీ పరోక్ష విమర్శలు



2 లో

# కీబోర్డ్ స్వరాలతో గిన్నిస్ గగనాన్ని తాకిన బన్సీలాల్‌పేట్ విద్యార్థి ఎలీయెజర్

## అభినందించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

ఏ ఎం న్యూస్/ హైదరాబాద్ :
హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచస్థాయి కీబోర్డ్ సంగీత కార్యక్రమంలో సికింద్రాబాద్ బన్సీలాల్‌పేట్‌కు చెందిన విద్యార్థి ఎం. ఎలీయెజర్ గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించాడు. 2026 ఫిబ్రవరి 2న హైదరాబాద్‌లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధుల సమక్షంలో నిర్వహించిన ఈ బృహత్తర కార్యక్రమంలో 22 దేశాలకు చెందిన సుమారు 2,000 మంది కీబోర్డ్ వాయిద్యకారులు గంటపాటు నిరంతరాయంగా కీబోర్డ్ వాయిస్తూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశేష ప్రతిభ కనబరిచిన 777 మంది విద్యార్థులను నిర్వాహకులు ప్రత్యేకంగా ఎంపిక చేశారు. పాస్టర్ హెబ్రోన్ ఫెలోషిప్‌కు చెందిన ఎం. ప్రవీణ్ కుమార్ కుమారుడు ఎం. ఎలీయెజర్ ప్రస్తుతం పదో తరగతి చదువుతున్నాడు. ఆయన ప్రతిభను గుర్తించిన హల్లెల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకులు అగస్టిన్ దండింగి స్వయంగా సర్టిఫికెట్ అందజేసి అభినందించారు. ఇటీవల గచ్చిబౌలిలోని విక్టరీ ఆడిటోరియంలో నిర్వహించిన "గిన్నిస్ అచీవర్స్ మీట్" కార్యక్రమంలో ఈ ప్రతిభావంతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎం. ఎలీయెజర్ సాధించిన విజయాన్ని పలువురు ప్రశంసించారు. ఈ సందర్భంగా శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను గిన్నిస్ రికార్డు గ్రహీత ఎలీయెజర్ తన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ విద్యార్థి మెడలో మెడల్ ధరింపజేసి, గిన్నిస్ వరల్డ్ రికార్డు సర్టిఫికెట్‌ను అందజేసి ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని



ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు. తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అవార్డు గ్రహీత తల్లిదండ్రులు ఎం. ప్రవీణ్ కుమార్ (పాస్టర్), ఎం. సుమతి, ఎం. రెబెకా జోయ్, ఎం. నిస్సీ డెబోరా, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ సీనియర్ నాయకుడు జీ.డి. విజయ్ పాల్ పాల్గొన్నారు.

# నాచారంలో గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా మాకే నాంపే ఏక్ పెడ్

ఏ ఎం న్యూస్, ఓయూ:
12 సంవత్సరాల మోడీ ప్రభుత్వ పాలన విజయవంతంగా పూర్తయిన సందర్భంగా "మాకే నాంపే ఏక్ పెడ్" (అమ్మ పేరిట ఒక మొక్క) కార్యక్రమంలో భాగంగా నాచారం లో నిర్వహించిన వృక్షారోపణ. ఘనంగా 'మాకే నాంపే ఏక్ పెడ్' కార్యక్రమం: పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత -- పోతగాని గోపాల్ గౌడ్ కేంద్రంలో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి నేతృత్వంలోని ప్రభుత్వం 12 సంవత్సరాల విజయవంతమైన పాలనను పూర్తి చేసుకున్న శుభసందర్భాన్ని పురస్కరించుకొని, దేశవ్యాప్త పిలుపులో భాగంగా మేడ్చల్ అర్బన్ జిల్లాలో "మాకే నాంపే ఏక్ పెడ్" (అమ్మ పేరిట ఒక మొక్క) కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు నాచారం హెచ్ఎంటి నగర్ డివిజన్లో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పోతగాని గోపాల్ గౌడ్ గారు స్వయంగా మొక్కలు నాటి, నీళ్లు పోశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ "ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మాకే నాంపే ఏక్ పెడ్' కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమం కాదు, అది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత.



కన్నతల్లిని ఎంతగా గౌరవిస్తామో, మనకు ప్రాణవాయువును ఇచ్చే ప్రకృతిని కూడా అంతే గౌరవించాలనే గొప్ప సంకల్పంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు." పర్యావరణ పరిరక్షణ-జీవన వేదం: పెరుగుతున్న కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్ (భూతాపం) బారి నుంచి మానవాళిని కాపాడుకోవాలంటే మొక్కలు నాటడం ఒక్కటే ఏకైక మార్గమని గోపాల్ గౌడ్ స్పష్టం చేశారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలిని, పచ్చని వాతావరణాన్ని అందించడం మన కర్తవ్యమన్నారు. 12 ఏళ్ల ప్రగతి ప్రస్థానం: గత 12 ఏళ్లలో మోడీ ప్రభుత్వం దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు, అడవుల పెంపకానికి పెద్దపీట వేసిందని ఆయన కొనియాడారు. ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరు మీద కనీసం ఒక మొక్కనైనా నాటాలని,



కేవలం నాటడమే కాకుండా అది వృక్షంగా మారేంత వరకు సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని జిల్లా ప్రజల కు, యువతకు, పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బొల్లం చంద్రమౌళి, బిజెపి సీనియర్ నాయకులు గడ్డం రాజిరెడ్డి,జవాజీ శ్రీధర్ రెడ్డి, గంధ మల్ల గోపి, మోర నర్సింహారెడ్డి, చంద్రయ్య,వెంకటరెడ్డి, వెంకన్న, ఆంజనేయులు, సుభాష్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమంలో మొక్కలు నాటిన బీజేపీ నేతలు

ఏ ఎం న్యూస్ / హైదరాబాద్ :



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బౌద్ధ నగర్ డివిజన్‌లోని ఎల్. నారాయణ నగర్‌లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బీజేపీ నాయకుడు మేకల హర్షకిరణ్ డివిజన్ నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, మనకు జన్మనిచ్చిన తల్లిని స్మరించుకుంటూ రాబోయే తరాలకు పచ్చని పర్యావరణాన్ని అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరిట కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం ద్వారా కాలుష్యాన్ని నియంత్రించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడ వచ్చని పేర్కొన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడాన్ని సామాజిక బాధ్యతగా భావించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ డివిజన్ అధ్యక్షుడు హనుమంతు ముదిరాజ్, యాదమ్మ, మమత, ప్రమీల, శాంతమ్మ, సావిత్రి, దేవిక, పద్మ, సుమలతతో పాటు ఇతర డివిజన్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# జీవో 38 ప్రకారమే బదిలీలు చేపట్టాలి

## - గాంధీ ఆసుపత్రిలో వైద్యుల నిరసన

ఏ ఎం న్యూస్ / హైదరాబాద్ :



రాష్ట్రంలో వైద్యుల బదిలీల వ్యవహారం వివాదాస్పదంగా మారింది. బదిలీల్లో ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 38 నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం (టీజీజీడీఏ) ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీ ఆసుపత్రి మెయిన్ బిల్డింగ్ ఎదుట వైద్యులు, నర్సులు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. బదిలీల ప్రక్రియలో పారదర్శకత లోపించిందని, స్పౌస్ కేటగిరీతో పాటు ఇతర ప్రాధాన్యతా నిబంధనలను పూర్తిగా విస్మరించారని ఆందోళనకారులు ఆరోపించారు. తమ డిమాండ్లు పరిష్కరించే వరకు సంఘం పదాధికారులు ఎవరూ బదిలీల ఆప్షన్ ఫారాలు సమర్పించబోరని స్పష్టం చేశారు. అలాగే సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాగా, కొందరు సీనియర్ వైద్యులు ఓపీ సేవలను బహిష్కరించినప్పటికీ, రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆసుపత్రిలో వైద్య సేవలను యథావిధిగా కొనసాగించినట్లు గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్. వాణి తెలిపారు.

# పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరిపిన జహీర్ అహ్మద్, వారి టీం..

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :





బిఆర్ఎస్ ఎమ్మెల్యే, ట్రబుల్ షూటర్‌గా పేరు తెచ్చుకున్న తన్నీరు హరీష్ రావు 1972, జూన్ మూడో తారీఖున జన్మించారు. ఆయన పుట్టినరోజు వేడుకలను తెలంగాణ వ్యాప్తంగా ఆయన అభిమానులు బిఆర్ఎస్ శ్రేణులు ఎంతో ఘనంగా నిర్వహిస్తారు. కొందరు అభిమానులు ఇసుక శిల్పాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ప్రత్యేక వీడియోల ద్వారా విన్నుతం గా శు భాకాంక్షలు తెలిపారు అటువంటి కార్యక్రమంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం శ్రీనగర్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, అందరినీ ఆప్యాయంగా పలకరించి జహీర్ అహ్మద్ తన అభిమానాన్ని కేక్ కటింగ్ రూపంలో చాటుకున్నారు. హరీష్ రావు పుట్టినరోజు వేడుకలను బంజారాహిల్స్ బసవతారకం క్యాన్సర్ హాస్పటల్ ముందు ఎంతోమంది పేషంట్లకు సంబంధించిన కుటుంబీకుల మధ్య వారి మిత్రుల సమక్షంలో ప్రత్యేక కేకు తీసుకొచ్చి కట్ చేసి హరీష్ రావు కు వినపడేంతగా శబ్దాలు చేస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న వారి మిత్రులు సయ్యద్ మజీద్, సమీర్ ,అమీర్, మాలిక్ ,ఫిరోజ్ ,వసిం, కలీం లు ఉన్నారు. హరీష్ రావు తన పుట్టినరోజు న తాను అత్యవసర పనిమీద ఉండి అందుబాటులో తమ అభిమానులను పార్టీ సీనియర్ నాయకులను కలవలేదు. ఈ విషయం తెలుసుకున్న జహీర్ అహ్మద్ మరుసటి దినం వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా జహీర్ అహ్మద్ మాట్లాడుతూ వారి పుట్టినరోజున వారిని కలవడం నేను ఎప్పటికీ మర్చిపోలేని రోజు అని అన్నారు.

# తెలంగాణ రాష్ట్ర డిజిపికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఉపాధ్యక్షుడు గోవిందరావు

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :
తెలంగాణ రాష్ట్ర డిజిపి సివి ఆనంద్ 1968 జూన్ 5న హైదరాబాద్ నగరం పాత బస్తీలోని పెట్లబర్జ్ ప్రభుత్వ ఆసుపత్రిలో జన్మించారు. వారి (సి.వి. ఆనంద్) పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ అధికారుల సంఘం మాజీ ఉపాధ్యక్షులు గోవిందరావు వారి కార్యాలయంలో సివి ఆనంద్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారుల సంఘంకి సంబంధించిన విషయాలను డీజీపీ సి.వి. ఆనంద్‌తో చర్చించారు గోవిందరావు.




# ప్రపంచ పర్యావరణ దినోత్సవం

## విశాఖలో సైకిల్ తొక్కిన చంద్రబాబు

## ఏయూ గ్రౌండ్స్ నుంచి నోవాటెల్ వరకు సైకిల్ సవారీ

## ఆంధ్రా వర్సిటీలో మొక్కలు నాటిన బాబు

**విశాఖపట్నం,జూన్5:**
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం నేతలు ఉత్సాహంగా సైకిలెక్కారు. చంద్రబాబు సహా నేతలంతా సైకిల్ తొక్కి పర్యావరణాన్ని ప్రచారం చేశారు. విశాఖలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉత్సాహంగా సైకిల్ తొక్కారు. ఐదున్నర కిలో మీటర్ల దూరాన్ని 21 నిమిషాల 18 సెకండ్లలో చేరుకున్నారు. విశాఖ ఏయూ గ్రౌండ్స్ నుంచి నోవాటెల్ వరకు సీఎం సైకిల్ సవారీ చేశారు. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్, పోలమాంబ గుడి, వాల్తేరు, బీచ్ రోడ్ మీదుగా నోవాటెల్‌కు ముఖ్యమంత్రి చేరుకున్నారు. ఎర్రటి ఎండ కాస్తున్నా ఉత్సాహంగా సైకిల్ తొక్కారు. సైకిల్ తొక్కుతూ ప్రజలకు అభివాదం చేసుకుంటూ సీఎం సైకిల్ ప్రయాణం సాగింది. సైకిల్ ర్యాలీలో సీఎం చంద్రబాబు వెంట జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు ఉన్నారు. శ్రీకాకుళంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, విజయవాడలో హోంమంత్రి అనిత కూడా సైకిలెక్కారు. విశాఖ ఏయూ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాలంటూ మొక్కని నాటారు. తిరుమలలో గ్రీనరీ త్వరలో 90 శాతానికి చేరుకోబోతోందని ఈ సందర్భంగా సీఎం అన్నారు. విశాఖ ఏయూలో మాత్రం కేవలం 25 శాతం మాత్రమే గ్రీనరీ ఉందని.. గ్రీనరీ పెంచేలా చర్యలు తీసుకోవాలని ఏయూ వీసీకి ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. మొక్కలు బాగా పెంచిన వాళ్లకే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లంటూ చంద్రబాబు సరదా వ్యాఖ్యానించారు. ఆంధ్రా యూనివర్సిటీని ఆదర్శంగా తయారు చేయాలని అన్నారు. చరిత్ర గల యూనివర్సిటీ.. ఎంతోమంది నాయకులు, విద్యావేత్తలు, ప్రముఖులను అందించిందని తెలిపారు. నెట్ జీరో కాన్సెప్ట్‌ను ఏయూలో ప్రవేశపెడుతున్నట్లు సీఎం చెప్పారు. వాతావరణ మార్పులపై అందరూ దృష్టి సారించాలన్నారు. యూనివర్సిటీకి కావాల్సిన 100శాతం విద్యుత్ ఇక్కడి నుంచే ఉత్పత్తి చేయాలన్నారు. యూనివర్సిటీ క్యాంపస్‌లో చెట్లను పెంచాలన్నారు. పిల్లలకు ఎక్స్‌పీరియన్స్ సెంటర్లుగా యూనివర్సిటీలను మార్చాలన్నారు. ఆంధ్రా యూనివర్సిటీలో కమిటీ ఆఫ్ ప్రొఫెసర్స్‌ను పెట్టి ఇన్‌హౌస్ నాలెడ్జ్‌ని అభివృద్ధి చేయాలని అన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ అన్ని ఇతర కాలేజీలను గైడ్ చేయాలన్నారు. యూనివర్సిటీ అభివృద్ధికి బ్లూ ప్రింట్ తయారుచేస్తామని తెలిపారు. యాక్షన్ ఎ÷-లాన్‌లో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. లెక్చరర్స్, స్టూడెంట్స్ అందరూ ఇందులో భాగస్వామ్యం కావాలన్నారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా తాను కూడా సైకిల్ మీద వెళ్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. ఫొటోల కోసం కాదని.. ఒక అలవాటు కావాలనే ఉద్దేశంతోనే సైకిల్‌పై వెళ్తున్నట్లు తెలిపారు. సైకిల్ తొక్కడం వలన ఎక్సర్సైజ్, ఫిట్నెస్ రెండూ అవుతాయన్నారు. ఏపీలో 33శాతం గ్రీన్ కవర్ ఉందని.. దీన్ని 50 శాతానికి పెంచడమే లక్ష్యమ న్నారు. నెట్ జీరో తీసుకురావాలని ప్రయత్నిస్తున్నా మని.. దీన్ని ఒక ఆదర్శంగా చేస్తామని సీఎం అన్నారు. నెట్ జీరో కార్యక్రమంలో భాగంగా సైకిల్‌పై నోవాటెల్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు వెళ్లారు.

## స్వయంగా రంగంలోకి దిగిన

# హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనర్..

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :



ప్రజల భద్రతే లక్ష్యంగా ఎప్పటికప్పుడు శాంతి భద్రతలను కాపాడడానికి వివిధ రకాల పేర్లతో వివిధ రకాల కార్యక్రమాలు హైదరాబాద్ నగరంలో చేస్తూ వస్తుంది పోలీస్ యంత్రాంగం . అటువంటి శాంతి భద్రత రక్షణలో భాగంగా ఆపరేషన్ కవచ్ అనే కార్యక్రమం హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ నేతృత్వంలో వెంగళరావు డివిజన్(జూబ్లీహిల్స్ నియోజకవర్గం) కృష్ణ కాంత్ పార్క్ వద్ద ముమ్మర వాహన తనిఖీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మధురానగర్ పోలీస్ స్టేషన్ సిఐ ప్రభాకర్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా 42 వాహనాలను సీజ్ చేశామని సిఐ ప్రభాకర్ మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. వాన దారులు ఎల్లప్పుడూ వాహనానికి సంబంధించిన పత్రాలను ఉంచుకోవాలని నగర భద్రతకు పోలీసులకు సహకరించాలని కోరారు.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,55,730**

**న్యూఢిల్లీ,జూన్5:**
భారత్‌లో బంగారం ధరల్లో పతనం కొనసాగుతోంది. గత రెండు రోజులుగా తగ్గిన బంగారం ధరలో శుక్రవారం కూడా స్వల్ప స్థాయిలో కోత పడింది. అయితే, కొన్ని రోజులుగా స్థిరంగా ఉంటున్న వెండి ధర మాత్రం తగ్గింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ఉదయం 10.30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,55,730కు పడిపోయింది. నిన్నటి ముగింపుతో పోలిస్తే ధరలో రూ.380ల మేర కోత పడింది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర కూడా రూ.350ల మేర తగ్గి రూ.1,42,750కు చేరుకుంది. ఇక నగరంలో కిలో వెండి ధరలో రూ.5 వేల మేర కోత పడింది. ప్రస్తుతం కిలో వెండి రూ.2.8 లక్షలుగా ఉంది. విజయవాడలో కూడా దాదాపు ఇవే రేట్స్ ఉన్నాయి. ఇక దేశవ్యాప్తంగా 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర సగటున రూ.350ల మేర తగ్గింది. చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,57,960గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,44,300గా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,55,730గా, 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,42,750గా ఉంది. దేశరాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,55,880గా, 10 గ్రాముల ఆర్నమెంటల్ పసిడి ధర రూ.1,42,900గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రస్తుతం ఔన్స్ (31.10 గ్రాములు) 24 క్యారెట్ల పసిడి ధర 4,444 డాలర్ల వద్ద, ఔన్స్ వెండి ధర 72 డాలర్ల వద్ద కొనసాగుతోంది.పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, విదేశీ సంస్థాగత పెట్టుబడుల నిరవధిక ఉపసంహరణ నేపథ్యంలో కొత్త పెట్టుబడుల విషయంలో మదుపరులు వేచి చూసే ధోరణిని ప్రదర్శిస్తున్నారని మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు బుధవారం రూ.5,616.56 కోట్లు, గురువారం రూ.4,447.06 కోట్ల నికర విక్రయాలు జరిపారు. డాలర్‌తో రూపాయి మారకం విలువ 2 పైసలు పెరిగి రూ.95.74 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ ముడి చమురు పీపా ధర ఒకదశలో 2.5 శాతానికి పైగా తగ్గి 95.33 డాలర్లకు దిగివచ్చింది. ఢిల్లీ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.700 పెరిగి రూ.1,60,300 పలకగా.. కిలో వెండి రూ.3,800 తగ్గుదలతో రూ.2,65,700కు దిగివచ్చింది. ఇంటర్నేషనల్ మార్కెట్లో ఔన్స్ (31.10 గ్రాములు) బంగారం ధర 4,472 డాలర్లు, సిల్వర్ 73.56 డాలర్ల స్థాయిలో ట్రేడయ్యాయి.

# సీ-ఫుడ్ ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానం

**ఏటా 197 లక్షల మెట్రిక్ టన్నుల సీ-ఫుడ్ ఉత్పత్తి**
**బ్లూ ఎకానమీ పెరిగితే దేశ ప్రగతికి దోహదపడుతుంది**
**సముద్ర ఉత్పత్తులకు కేంద్రం సహకారం ఉండాలి**
**నేషనల్ సీఫుడ్ ఎక్స్‌పోర్ట్స్ వర్క్‌షాపులో సిఎం చంద్రబాబు**

**విశాఖపట్టణం,జూన్5:**
భారతదేశంలో సీ-ఫుడ్ ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రతి ఏటా 197 లక్షల మెట్రిక్ టన్నుల సీ-ఫుడ్ ఏపీ నుంచి ఉత్పత్తి అవుతోందని పేర్కొన్నారు. ఏపీలో బ్లూ ఎకానమీ పెరిగితే దేశ ప్రగతికి దోహదపడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. విశాఖలో సీ-ఫుడ్ ఎగుమతుల జాతీయ వర్క్‌షాప్ ఘనంగా ప్రారంభ మైంది. సీఎం చంద్రబాబు నాయుడు జ్యోతి ప్రజ్వలన చేసి వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఆక్వా ఉత్పత్తుల నాణ్యతను పెంచుతామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. దేశంలోని మత్స్యసంపదలో 28 శాతం ఏపీ నుంచే వస్తోందని చెప్పారు. విశాఖపట్నంలో 'నేషనల్ సీఫుడ్ ఎక్స్‌పోర్ట్స్'పై నిర్వహించిన వర్క్‌షాప్‌లో కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. సముద్ర ఉత్పత్తుల ఎగుమతులను పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. పదేళ్లలో 5 శాతం నుంచి 70 శాతం పెరుగుదల కనిపించింది. తక్కువ వ్యవధిలో ఎక్కువ ఉత్పత్తులను ఎగుమతి చేసే స్థాయికి వెళ్లాం. ఆక్వా ఉత్పత్తుల ఎగుమతిలో దేశంలో ఏపీదే అగ్రస్థానం. రొయ్యల ఉత్పత్తిలో 66 శాతం, సీఫుడ్ ఆదాయంలో 38 శాతం మన రాష్ట్రం నుంచే వస్తోంది. రాష్ట్రంలో ఆక్వా ఉత్పత్తులు పెరిగేందుకు కేంద్రం అండగా నిలబడాలి. రొయ్యల ఉత్పత్తి మరింత పెరిగేందుకు ఏపీ అన్నివిధాలా అనుకూలం. విశాఖపట్నం, భీమవరం, కాకినాడ, నెల్లూరు, కృష్ణపట్నం ప్రాంతాలు ఆక్వా ఉత్పత్తి కేంద్రాలుగా ఉన్నాయి. రైతులు పొలాల్లో తీసిన కుంటలు కూడా సంపద సృష్టిస్తున్నాయి. రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలకు ఎప్పుడూ డోర్లు తెరిచే ఉంటాయి. వారు ఎప్పుడైనా నన్ను కలవొచ్చు.. ఫోన్ చేసి రావొచ్చని చంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా కాకినాడ పోర్టును ఆధునికీకరణ చేస్తామని కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ప్రకటించడంపై ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర మత్స్యశాఖ ప్రాంతీయ కార్యాలయానికి అవసరమైన స్థలాన్ని 15 రోజుల్లో ఇస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. 'భారతదేశంలో మొత్తం చేపల ఉత్పత్తిలో ఏపీ వాటా 28 శాతంగా, రొయ్యల ఉత్పత్తిలో 66 శాతంగా ఉంది. దేశ సముద్రపు ఆహార ఎగుమతుల్లో ఏపీ నుంచే కేంద్రానికి దాదాపు 38 శాతం ఆదాయం వస్తోంది. సంవత్సరానికి రూ.28,000 కోట్లకు పైగా సీ-ఫుడ్ ఎగుమతులు ఏపీ నుంచే జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందితే భారతదేశ సముద్ర ఆహార ఎగుమతులూ అభివృద్ధి చెందుతాయి. ఆక్వా రంగంలో ఏపీ ఆవిష్కరణలు చేస్తే భారతదేశ బ్లూ ఎకానమీ నిస్సందేహంగా ముందుకు సాగుతుంది. ప్రపంచవ్యాప్తంగా జరిగే సీ-ఫుడ్ బిజినెస్‌లో భారత్ వాటా కేవలం 5 శాతం మాత్రమే. ఈ రంగంలో దేశానికి పెద్దఎత్తున అవకాశాలు ఉన్నాయి. బ్లూ ఎకానమీ ద్వారా ఆర్థిక వృద్ధి సాధ్యం. నీరు ఉన్న చోట నాగరికతలు విలసిల్లుతాయి.

# తాతయ్య, అమ్మమ్మ ఆశీర్వాదంతో నేను : వెలిశెట్టి గణేష్..

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :
23 సంవత్సరాలు (2003) కిందట మా అమ్మ దూరమైన మమ్మల్ని (నన్ను నా చెల్లెలు దివ్య) నీ చేరదీసి మా బాధ్యతను వారి మీద వేసుకొని చిన్నప్పటినుంచి మమ్మల్ని చదివించి, పెంచి ,పోషించిన తాతయ్య (శాసనాల గాలయ్య), అమ్మమ్మ (శాసనాల నాగమణి)కి మా జీవితాంతం రుణపడి ఉంటామని, వారి రుణాన్ని ఏ విధంగా తీర్చుకోవాలో తెలియటం లేదని, వారు ఎప్పుడూ సంతోషంగా ఉండాలని కోరారు, మనవడు (బిడ్డ కొడుకు) వెలిశెట్టి గణేష్. విషయానికొస్తే శుక్రవారం (5/6/2026) వెలిశెట్టి గణేష్ పుట్టినరోజు. పుట్టినరోజు వేడుకలను తాతయ్య, అమ్మమ్మ, లతోపాటు మామయ్య (శాసనాల సురేష్), అత్తయ్య (శాసనాల సంధ్య) ల మధ్య ఘనంగా జరుపుకున్నారు. గణేష్ పుట్టినరోజు సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం నూతనంగా డివిజన్ ఏర్పడిన శ్రీకృష్ణ నగర్ లోని మెయిన్ రోడ్ 1534 పిల్లర్ నెంబర్ సమీపంలో ఉన్న కృష్ణానగర్ పోచమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో కుటుంబ సమేతంగా వెళ్లి అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు



గణేష్. తన పుట్టినరోజు సందర్భంగా అమ్మమ్మ సలహా మేరకు అమ్మమ్మ ఆశీర్వాదంతో 350 మందికి అన్న ప్రసాదం వితరణ చేశానని తెలిపారు. ఈ కార్యక్రమం మెట్రో స్టేషన్ కింద ఉన్న ప్రాంతంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం నుండి హైదరాబాద్ వచ్చినప్పటి నుంచి నన్ను తన కొడుకులా చూసుకున్న మా అత్తమ్మ (శాసనాల సంధ్య) ను నేను ఎప్పటికీ మర్చిపోను అని అన్నారు. ఖమ్మం నుండి(2003 లో) మమ్మల్ని తన భుజాన



వేసుకొని తీసుకువచ్చిన మా మామయ్య అంటే మాకు ప్రాణం అని అన్నారు. నా మామయ్య కుమారులు పెద్ద కుమారుడు (శాసనాల తనుష్ కుమార్), చిన్న కుమారుడు (శాసనాల వరుణ్ సందేశ్) లు కలిసి నా చేత కేక్ కట్ చేపించిన ఈరోజు నేను మర్చిపోలేని రోజు అని అన్నారు చివరగా తాతయ్య ,అమ్మమ్మ ఆశీర్వాదంతో నేను ఉన్నాను అని అన్నారు.

# పెద్ది బాక్సాఫ్ కలెక్షన్ల సునామీ




## తొలిరోజే రూ.135.36 కోట్లు వసూలు బాక్సాఫీస్ ఛాంపియన్' అంటూ పోస్టర్ విడుదల

ఆటలోనూ, పోరాటంలోనూ ఛాంపియన్ అనిపించుకున్నాడు 'పెద్ది'. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు తెరకెక్కించిన ఈ సినిమా తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చి హిట్‌గా నిలిచింది. పెద్దిగా రామ్ చరణ్ తన నటనతో మెప్పిస్తుండగా.. చాలా రోజుల తర్వాత ఆయన ఖాతాలో హిట్ పడిందంటూ అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. ఈ సినిమా మొదటి రోజు కలెక్షన్స్‌ను నిర్మాణ సంస్థ తాజాగా వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా ఫస్ట్‌డే రూ.135.36 కోట్లు వసూలుచేసినట్లు అధికారికంగా ప్రకటించింది. 'బాక్సాఫీస్ ఛాంపియన్' అంటూ పోస్టర్ విడుదల చేసింది. 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద తొలిరోజే కలెక్షన్ల సునామీ సృష్టించింది. గురువారం ప్రపంచవ్యాప్తంగా అత్యంత భారీ స్థాయిలో విడుదలైన ఈ చిత్రం మొదటి రోజే ఏకంగా రూ. 135.36 కోట్ల గ్రాస్ వసూలు చేసి సరికొత్త రికార్డులను సృష్టించినట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ అద్భుతమైన ఓపెనింగ్స్‌తో భారతీయ చిత్ర పరిశ్రమలో సరికొత్త సంచలనం సృష్టించింది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ చిత్రం ఇండియాలో గురువారం నాడు సుమారు రూ. 51 కోట్ల నెట్ కలెక్షన్స్ సాధించగా, బుధవారం నాటి పెయిడ్ ప్రివ్యూల ద్వారా మరో రూ. 18.50 కోట్లు రాబట్టింది. దీనితో మొత్తంగా ఇండియా నెట్ కలెక్షన్ రూ. 69.50 కోట్లకు చేరింది. ఇక ఇండియా గ్రాస్ కలెక్షన్ దాదాపు రూ. 82.49 కోట్లుగా నమోదు కాగా, ఓవర్సీస్ గ్రాస్ సుమారు రూ. 30 కోట్లుగా ఉంది. మరోవైపు వర్కింగ్ డే అయినప్పటికీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలోని థియేటర్లలో దాదాపు 68 శాతం ఆక్యుపెన్సీతో ప్రేక్షకులు థియేటర్లకు బారులు తీరారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, జియో స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ కథానాయికగా నటించగా, కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, బొమన్ ఇరానీ, జగపతి బాబు, దివ్యేందు ముఖ్య పాత్రలు పోషించారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అందించిన అద్భుతమైన సంగీతం, రత్నవేలు సినిమాటోగ్రఫీ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. రామ్ చరణ్ అభిమానులతో పాటు సాధారణ ప్రేక్షకులు కూడా ఈ చిత్రానికి బ్రహ్మరథం పడుతుండటంతో, వీకెండ్ ముగిసే సరికి ఈ కలెక్షన్ల జోరు మరిన్ని రికార్డులను తిరగరాయడం ఖాయమని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. విజయనగరం జిల్లాలోని కొండ కింద ఊరు అది. వందల మంది జీవనం సాగిస్తున్నా, ప్రభుత్వ రికార్డుల్లో ఆ ఊరికి గుర్తింపు అన్నదే ఉండదు. అందుకే ఆ ఊరు అన్నా, అక్కడి నుంచి వచ్చిన మనుషులన్నా అందరికీ చిన్న చూపు. ఆ ఊళ్లో పుట్టి పెరిగినవాడే పెద్ది (రామ్‌చరణ్). రోజూ విజయనగరం వెళ్లి కూలి పనులు చేసుకుంటుంటాడు. పేరుకి కూలి అయినా క్రికెట్‌లో మాత్రం రాటుదేలిన ఆటగాడు. అందుకే విజయనగరం, బొబ్బిలి క్రికెట్ జట్లు వేలంలో పెద్దిని కొనేందుకు పోటీపడుతుంటారు. అలాంటి ఆటగాడు క్రికెట్‌ని వదిలి కుస్తీ క్రీడాకారుడిగా ఎందుకు మారాల్సివచ్చింది? పెద్ది ప్రయాణంపై అప్పలసూరి (జగపతిబాబు), గౌర్‌నాయుడు (శివరాజ్‌కుమార్) ఎలాంటి ప్రభావం చూపించారు? ఈ కథలో అచ్చియమ్మ (జాన్వీ కపూర్) ఎవరు? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి.

## పెద్దిలో జాన్వీ పాత్రపై విమర్శలు

### సరైన ప్రాధాన్యం లేదంటూ సోషల మీడియా పోస్ట్ జాన్వీ లైక్ కొట్టడంతో మరింత దుమారం



నటి జాన్వీకపూర్ ఒక ఇన్‌స్టా పోస్ట్‌కు చేసిన లైక్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన 'పెద్ది' తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చింది. దీనికి సంబంధించి ఇన్‌స్టాలో ఓ పేజ్ పెట్టిన రివ్యూను జాన్వీకపూర్ లైక్ చేశారు. అయితే ఆ రివ్యూలో జాన్వీకపూర్ పాత్రకు సరైన ప్రాధాన్యం దక్కలేదని రాశారు. 'పెద్ది: భారతీయ సినిమా చరిత్రలో ఒక కథానాయికకి జరిగిన అత్యంత అవమానం' అని హెడ్డింగ్ పెట్టారు. దీన్ని జాన్వీ లైక్ చేయడం ఒక్కసారిగా హాట్ టాపిక్‌గా మారింది. తన పాత్రకు ప్రాధాన్యం దక్కలేదని జాన్వీ స్వయంగా సమర్థించారని కొందరు అంటుంటే.. పొరపాటున కొట్టి ఉంటారని మరికొందరు భావిస్తున్నారు. ఈ వార్తలు రావడంతో జాన్వీ ఆ పోస్ట్‌ను అన్‌లైక్ చేశారు. అయితే ఈలోపే దీనికి సంబంధించిన స్క్రీన్‌షాట్‌లు నెట్టింట ప్రత్యక్షమయ్యాయి. రూ.350 కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రంలో జాన్వీకపూర్ 'అచ్చియమ్మ' పాత్రలో కనిపించిన విషయం తెలిసిందే. ఇక భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా తొలిరోజు కలెక్షన్లలో జోరు చూపించింది. మొదటి రోజు ప్రీమియర్స్‌తో కలిపి రూ.135 కోట్లు వసూలు చేసింది.

## జననాగన్ మూవీ రిలీజ్ వ్యవహారం

### థియేట్రికల్ ఒప్పందాలు రద్దు చేసుకున్నట్లు వార్తలు




ఈ ఏడాది ప్రారంభం నుంచి వార్తల్లో ఉన్న చిత్రం 'జననాయగన్'. తమిళనాడు ముఖ్యమంత్రి, అగ్ర కథానాయకుడు విజయ్ చివరి సినిమాగా రూపొందిన 'జననాయగన్' సెన్సార్ కారణంగా ఆగిపోయిన విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించిన ఓ వార్త చర్చనీయాంశంగా మారింది. ఈ సినిమాకు సంబంధించిన థియేట్రికల్, నాన్-థియేట్రికల్ డీల్స్ విషయంలో విజయ్ ఒక సంచలన నిర్ణయం తీసుకున్నట్లు కోలీవుడ్‌లో వార్తలు వస్తున్నాయి. జనవరి 9నే 'జననాయగన్' థియేటర్లలోకి రావాల్సిఉంది. అయితే, సెన్సార్ పరమైన కొన్ని ఇబ్బందుల వల్ల చివరి నిమిషంలో వాయిదా పడింది. ఐదు నెలలు గడిచినా ఇప్పటివరకు రిలీజ్ డేట్‌పై ఎలాంటి స్పష్టత రాలేదు. ఇప్పటికే ఈ సినిమా నాన్-థియేట్రికల్ ఒప్పందాలు రద్దయినట్లు తెలుస్తోంది. దీనితోపాటు ఇప్పటివరకు జరిగిన అన్ని థియేట్రికల్ అగ్రిమెంట్లను కూడా రద్దు చేసి, డిస్ట్రిబ్యూటర్లకు అడ్వాన్స్ డబ్బులను తిరిగి ఇచ్చేయాలని విజయ్ నిర్మాతలకు సూచించినట్లు సమాచారం. దీంతో నిర్మాణసంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ మీటింగ్ ఏర్పాటుచేసినట్లు తెలుస్తోంది. సినిమా విడుదల తేదీ ఖరారైన తర్వాత సొంతంగా రిలీజ్ చేసుకోవాలని విజయ్ సలహా ఇచ్చారట. హెచ్.వినోద్ దర్శకత్వంలో సామాజిక కథాంశంతో రూపొందిన చిత్రం 'జన నాయ గన్'. ఈ పొలిటికల్ డ్రామాను కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మించింది. ఇందులో విజయ్‌కు జోడీగా పూజా హెగ్డే నటించారు. మమితా బైజూ, బాబీ దేవోల్ కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రం తెలుగు హిట్ సినిమా 'భగవంత్ కేసరి' ఆధారంగా రూపొందినట్లు గతంలో వార్తలు వచ్చాయి.

## Mana Cinemalu

## దూత వెబ్ సీరిస్‌కు నిర్మాతగా నాగచైతన్య



'దూత' వెబ్‌సిరీస్‌తో తొలి ప్రయత్నంలోనే విజయాన్ని అందుకున్నారు నటుడు నాగచైతన్య. ఇప్పుడు ఈ హిట్ సిరీస్‌కు సీక్వెల్ సిద్ధమవుతోంది. శుక్రవారం పూజా కార్యక్రమాలు జరగ్గా.. నాగార్జున క్లాప్ కొట్టి దీన్ని ప్రారంభించారు. ఈ సీక్వెల్‌కు నాగచైతన్య నిర్మాతగా వ్యవహరించనుండటం విశేషం. 'దూత సెకండ్ చాప్టర్‌లో నిర్మాతగా నా తొలి అడుగు' అంటూ నాగచైతన్య ఫొటోలు పంచుకున్నారు. మరోసారి మ్యాజిక్ చూడడానికి సిద్ధంగా ఉండాలని కోరారు. విక్రమ్ కె. కుమార్ దర్శకత్వంలో రూపొందిన 'దూత'.. 2023 డిసెంబరు 1న 'అమెజాన్ ప్రైమ్ వీడియో'లో విడుదలై పలు రికార్డులు సొంతం చేసుకుంది. ఈ హారర్ మిస్టరీ థ్రిల్లర్‌లో జర్నలిస్టు సాగర్ వర్మ అవధూరిగా నాగచైతన్య ఆకట్టుకున్నారు.

## జూలైలో విడుదల కానున్న ది ఇండియా స్టోరీ




భారతదేశంలో జరిగిన కొన్ని నమ్మలేని సంచలన నిజాల ఆధారంగా తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ అండ్ హార్డ్ హిట్టింగ్ మూవీ 'ది ఇండియా స్టోరీ'. 'స్లో పాయిజన్ ఇన్ ప్రోగ్రెస్' అనే పవర్‌ఫుల్ ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ చిత్రంలో కాజల్ అగర్వాల్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా, శ్రేయాస్ తల్పాడే కీలక పాత్రలో నటిస్తున్నాడు. సాగర్ బీ దేశ్‌పాండే దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీతో పాటు టీజర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ చిత్రం జూలై 24న ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున థియేటర్లలో విడుదల కానుంది. దేశవ్యాప్తంగా ఉన్న సినిమా ప్రియులను ఆకట్టుకునేలా ఈ చిత్రాన్ని హిందీ, తమిళం మరియు తెలుగు భాషల్లో ఒకేసారి ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఇక టీజర్ చూస్తుంటే.. సమాజంలో దాగి ఉన్న అత్యంత దిగ్భ్రాం÷-రతికరమైన నిజాలను, తెరవెనుక జరిగిన పరిణామాలను కళ్లకు కట్టినట్లు చూపించబోతున్నామని చిత్ర యూనిట్ ఈ సందర్భంగా ప్రకటించింది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా అనౌన్స్‌మెంట్ పోస్టర్ సామాజిక మాధ్యమాల్లో విపరీతమైన ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఒక విలక్షణమైన కథాంశంతో, ప్రేక్షకులను ఆలోచింపజేసే సస్పెన్స్ డ్రామాగా ఈ సినిమాను రూపొందించినట్లు తెలుస్తోంది.

### సుదీర్ఘ కాలం తరవాత

## వైష్ణవ్ తేజ్ మూవీకి ఓకే



'ఉప్పెన' సినిమాతో టాలీవుడ్‌లోకి బ్లాక్‌బస్టర్ ఎంట్రీ ఇచ్చిన మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్, గత కొంతకాలంగా ఆశించిన స్థాయిలో విజయాలు లేకపోవడంతో తన తదుపరి ప్రాజెక్ట్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సాలిడ్ హిట్‌తో మళ్లీ ట్రాక్‌లోకి ఎక్కాలనే పట్టుదలతో ఉన్న ఈ యంగ్ హీరో, కథల ఎంపిక కోసం గత మూడు సంవత్సరాలలో ఏకంగా 100కు పైగా స్క్రిప్ట్‌లను తిరస్కరించినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో గట్టి టాక్ నడుస్తోంది. అయితే ఎట్టకేలకు ఈ సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ వైష్ణవ్ తేజ్ తన తదుపరి సినిమాను అధికారికంగా ఖరారు చేశారు. యువ దర్శకుడు మహేష్ ఎస్ చెప్పిన ఒక కథ ఈ యంగ్ హీరోను ఎంతగానో ఆకట్టుకోవడంతో ఆయన వెంటనే ఈ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తుంది. గతంలో సుధీర్ బాబు హీరోగా వచ్చిన 'హంట్' చిత్రానికి మహేష్ ఎస్ దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే. టాలీవుడ్‌లో వరుస క్రేజీ చిత్రాలను నిర్మిస్తున్న ప్రముఖ నిర్మాణ సంస్థ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమాను భారీ బ్జడెట్‌తో నిర్మించనుంది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతున్నాయి. వచ్చే నెలలో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటనతో పాటు మిగిలిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను చిత్ర యూనిట్ వెల్లడించనుంది. ఆ వెంటనే సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను కూడా ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. సుదీర్ఘ విరామం తర్వాత ఎంతో ఆలోచించి వైష్ణవ్ తేజ్ ఓకే చేసిన ప్రాజెక్ట్ కావడంతో మెగా అభిమానుల్లో ఈ సినిమాపై అప్పుడే భారీ అంచనాలు నెలకొన్నాయి.